శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పురవీధుల్లో సందడి చేసిన హీరో "నవీన్ పోలిశెట్టి"



**నెల్లూరు,ఆగస్టు25 ప్రభాతవార్త-విద ్య** నెల్లూరు నగర పురవీధుల్లో వర్ధమాన సినీ హీరో నవీన్ పోలిశెట్టి సందడి చేశారు. ఎటువంటి సెకు ్యరిటీ లేకుండా నగరంలోని స్థానిక కూరగాయలమార్కెట్ సెంటర్‌లో ఆగస్మాత్తుగా ప్రత్యక్ష్యమపై అందరిని ఆశ్చర్యానికి గురిచేశారు. సినిమాల్లో చూసే హీరో ఒక్కసారిగా కళ్లముందుకు రావటంతో అక్కడే ఉన్న యువత, ఆయన అభిమానులు సెల్ఫీలు దిగేందుకు బారులు తీరారు. అనంతరం అభిమానులతోకలిసి అక్కడే ఉన్న మురళీకృష్ణ రెస్టారెంట్‌కి వెళ్లి బోజనం చేశారు. అనంతరం మాగుంట లేఅవుట్‌లోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ పోలిశెట్టి మాట్లాడుతు తాము హీరోగా నటించిన మెట్టమెదటి చిత్రం ఏజంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ 80శాతం నెల్లూరు నగరం, పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుకుని ఘనవిజయం సాధించిందన్నారు. ఎ సినిమా అయినా అయినా ప్రమోషన్స్ నెల్లూరునుండే ప్రారంభించటం తనకు ఆనవాయితీగా వస్తున్న అలవాటన్నారు. తొలిసినిమా చిత్రీకరణ రోజుల్లో పుర వీధుల్లో బాగా తిరగటం వలన ఈ ప్రాంతం మెత్తం తనకు బాగా తెలుసని, నగరంలోని వంటకాలు, ప్రత్యేకంగా మురళీకృష్ణ స్వీట్స్ అంటే తనకెంతో మక్కువన్నారు. ఈనెల 27న తాను నటించిన చిత్రం మిస్ శెట్టి,మిస్టర్ పోలిశెట్టి చిత్రం విడుదల కానున్న నేపద్యంలో తాను నెల్లూరు నగరానికి రావటం జరిగిందన్నారు. ఈ చిత్రంలో తనతోపాటూ హీరోయిన్‌గా అరుంధతి, విక్రమార్కుడు, సూపర్, సింగం, బాహుబలి, బాహుబలి-2 తదితర బ్లాక్‌బాస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించిన అనుష్క నటించటం సంతోషదాయకమన్నారు. ఈ చిత్ర కథపై ఉన్న నమ్మకంతో తాము అడిగిన వెంటనే నటించేందుకు ఆమె ఒప్పుకోవటం జరిగిందని, కుటంబ బంధాలు, మానవీయ విలువలను తెలిపే కుటుంబ కథా చిత్రం మా సినిమా అని స్పష్టచేశారు. అందరూ ఈ చిత్రాన్ని ఆదరించి ఘనవిజయం చెయ్యాలని కోరారు. అనంతరం అక్కడనుండి ఆయన స్థానిక ఎంజిబి మాల్‌లో కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు, నటీనటులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో వరలక్ష్మివ్రతం





**బిట్రగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం భక్తి శ్రద్దలతో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్రతంలో సుమారు 2 వేల మందికిపై భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి దంపతులు సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి వెండిరూపు, పూజాసామాగ్రిని వితరణగా సమకూర్చారు. సంప్రదాయబద్దంగా మంగళవాయిద్యాలతో పూజా సామాగ్రిని వేదికపైకి తీసుకురాగా ఆలయ ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరలక్ష్మి వ్రతానికి విచ్చేసిన భక్తులకు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ వెంకటేశ్వర్లు తీర్ధప్రసాదాలు, వసతులు కల్పించారు. వరలక్ష్మి వ్రతానికి కావలి, చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు హాజరయ్యేందుకు కావలి ఆర్టీసి డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసు కూడా నడపడంతో వేలాది మంది ఈ వ్రతాన్ని స్వయంగా పాల్గొని వీక్షించేందుకు అవకాశం ఏర్పడింది.

## కండలేరులో చెన్నై ఇంజనీరింగ్ అధికారుల బృందం పరిశీలన



**కండలేరుడ్యాం(రాపూరు),ఆగస్టు25ప్రభాతవార్త** తెలుగగంగలో అంతర్భాగమైన రాపూరు మండలంలోని కండలేరు జళాశాయాన్ని శుక్రవారం చెన్నై మెట్రో వర్క్స్ చీఫ్ ఇంజనీర్ యం.జయకర్ జేసుదాసు నేతృత్వంలోని ఇంజనీరింగ్ అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కండలేరు డ్యాంలో వున్న నిటీ నిల్వల వివరాలను వారు ఇక్కడి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెడ్ రెగ్యులేటర్‌ను, పికప్ ఏరును, సత్య సాయిగంగ కాలువలో ప్రవాహంలో వున్న నీటిని పరిశీలించారు. చెన్నై నగరానికి నీటి విడుదల విషయమై ముందుగా వారు ఇక్కడ పర్యటించినట్లు తెలుస్తుంది. చెన్నై ఇంజనీరింగ్ బృందంలో ఇఇ ఎన్.తిలైకారసి, ఎ.ఇ.ఇలు పి.డి అజిత్ కుమార్,ఎ.రాజా చిదంబరం, ఎఇలు పి. పళని కుమార్, ఎస్.సతీష్‌కుమార్‌లు వుండగా తెలుగుగంగ ఎస్ఇ కె.హరినారాయణ రెడ్డి, ఈ.ఈ పి. విజయ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఈఈ యం. విజయ రామి రెడ్డి, డిఇ బాబయ్య, ఎఇఇలు కె. అనీల్ బాబు, య. హరి కృష్ణ, జి. గోపీ కృష్ణ, యం. రేవతి తదితరులున్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**నెల్లూరు ఆగస్టు 25, ప్రభాతవార్త-వైద్యం** మనుబోలు మండలం చెరుకుమూడిలో ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ జరిగిన ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం లేదన్నారు. అందరికి స్వల్పగాయాలతో బయటపడ్డారన్నారు. స్వల్పగాయాలైన వారికి కసుమూరులోని పిహెచ్‌సిలో వైద్య సహాయంబ అందించడం జరిగిందన్నారు. పెద్ద గాయాలైన వారికి సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో వైద్య పరీక్షలు, స్కానింగులు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ వైద్యులను మంత్రి ఆదేశించారు. అవసరమైతే రిఫరల్ ఆసుపత్రులకు పంపించి వైద్యం చేయించమని ఆదేశాలు జారీ చేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్ధానాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కాకుటూరి లక్ష్మిసునంద పాల్గొన్నారు.

## సచివాలయంలో కంప్యూటర్లు చోరీ

**తోటపల్లిగూడూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త** మండలంలోని కోడూరు మేజర్ పంచాయతీ వన్ కొత్త కోడూరు సచివాలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు పంచాయతీ కార్యదర్శి కే.శ్రీనివాసులు గురువారం మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. మేడ పై భాగం నుంచి కిందికి దిగి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ఇందులో మూడు మానిటర్లు, మూడు సీపీఎస్, ఒక కీబోర్డు, మూడు మౌస్‌లు చోరీకి గురైనట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2లక్షల ఉండవచ్చన్నారు. సోమవారం ఉదయం ఈ విషయం గమణించిన సచివాలయ సిబ్బంది తన దృష్టికి తేవడంతో సోమవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి తెలిపారు. ఈ విషయమై ఎస్సై స్పందిస్తూ ఫిర్యాదు అందినట్లు సీసీ పుటేజ్ ఆధారంగా కేసు విచారిస్తున్నామని, నిందితులను గుర్తించి రికవరి చేస్తామన్నారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మండలంలో సంచరించినట్లు తెలుస్తుంది. కోడూరు ప్రభుత్వ వైద్యశాల తలుపుల తాళాలను తొలగించినట్లు కూడా తెలుస్తుంది. అయితే అక్కడ ఏ విధమైన చోరీ జరగలేదు.కానీ సచివాలయంలో చోరీ కారణంగా కంప్యూటర్లు లేకపోవడంతో సిబ్బంది దినసరి కార్యక్రమాలు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు.

## శ్రీ మహావిష్ణువు అయ్యప్ప స్వామి సన్నిదిలో సామూహిక కుంకుమార్చన

**రాపూరు,ఆగస్టు25ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని మద్దెలమడుగు వద్ద వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిదిలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక ఆలంకారం, పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున మహిళా భక్తులు సామూహికంగా కుంకుమార్చనా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు శ్రావణ మాసంలో మహిళలకు వారి మాంగళ్యం చల్లగా వుండేందుకు ఈ వత్రం నిర్వహిస్తారని వ్రతం యెక్క విశిష్టతను తెలియ చెప్పారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి,అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

# వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత



**నెల్లూరు అర్భన్, ఆగస్టు 25,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తించడం జరుగుతుందని, ఈ విషయంపై జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ పక్రియను నూటికి నూరుశాతం పూర్తి చేసి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఇప్పటికే 18 మందికి డ్రోన్ పైలెట్స్‌గా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయాధికారులకు సూచించారు. ధాన్యం సేకరణలో భాగంగా రవాణా, హమాలీ ఛార్జీలు జిల్లాలో ఇంకా చెల్లించాల్సి ఉందని, వాటిని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖాధికారుకు తెల్పడం జరిగింది. ఉద్యాన శాఖ ద్వారా పెరటి మొక్కలను పంపిణీ చేసేలా అధికారులు ప్రణాళిక సిద్దం చేయాలని సూచించారు. నేడు జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత లేదని ఆయన అన్నారు. నేడు ధాన్యానికి గిట్టుబాటు ధర కంటే ఎక్కువధర మార్కెట్‌లో లభిస్తున్నందున రైతులు సంతోషంగా ఉన్నారని నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయానికి అవసరమైన సలహాలు, సూచనలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ గ్రామ, మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని జిల్లా స్థాయిలో చర్చించి ప్రభుత్వానికి నివేదించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ పంట కాలాల్లో తప్పనిసరిగా ఈ క్రాప్ ద్వారా రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ధాన్యం కొనుగోలు రాయితీపై విత్తనాలు, సున్నా వడ్డీ పంటలు రుణాలు, పంటల భీమా, ఎరువుల, పురుగు మందుల సబ్సిడీ ఈక్రాప్ డేటా ద్వారానే రైతులు పొందగలరన్నారు. ఈ క్రాప్ నమోదులో వ్యవసాయ అధికారులతో పాటు రైతులు కూడా అంతే బాధ్యత ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో నూటికి నూరుశాతం ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ పక్రియ పూర్తి చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ నమోదులో క్షేత్ర స్థాయిలో పొ ం ్ పొ ట్ల క ్ ు తా వు ు లో క ్ ం డా వ్యవసాయశాయాధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా ఇప్పటి నుండే అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలుత జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యకశాఖ, మైక్రోఇరిగేషన్, మార్క్‌ఫెడ్ మార్కెటింగ్ శాఖ అధికారులు, ఆయా శాఖల ద్వారా రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల వివరాలను, గత వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ యూనివర్సిటీ విశ్వబోర్డు మెంబరు చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు, జిల్లా ఉద్యానశాఖాధికారి ఎంవీ సుబ్బారెడ్డి, పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరక్టర్ కోటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డీఎం పవన్,ఎల్డీఎం టి.శ్రీకాంత్, ప్రదీప్‌కుమార్, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, ఏడీ మార్కెటింగ్ అనితకుమారి, ఇరిగేషన్ పౌర సరఫరాల శాఖ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖాధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోనలో ఆదిలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం





**పెంచలకోన(రాపూరు),ఆగస్టు25ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రవణ శుక్రవారం సందర్భంగా ఆధిలక్ష్మి అమ్మవారి సన్నిదిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,పూలాంగి సేవ, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉద్యానవనంలోని కళ్యాణ మండపంలో అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతో ప్రత్యేక ఆలంకరణ నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు,వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య అమ్మవారికి వరలక్ష్మి వత్రం నిర్వహించారు.వరలక్ష్మి వత్ర విశిష్టతను అర్చక స్వాములు భక్తులకు వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,ఆలయ సహయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డిలు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వాముల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# పోలీసుల సమస్యల పరిష్కారానికి సంక్షేమ దివాస్



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 25,ప్రభాతవార్త** పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి సంక్షేమ దివాస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పోలీసు అధికారులు, సిబ్బంది(సివిల్, ఏఆర్, హోంగార్డ్స్) నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించిన తదుపరి కవాతును వీక్షించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్దుల ఫిర్యాదులలో మర్యాదగా సున్నితంగా వ్యవహారిస్తూ తక్షణమే స్పందించాలని తెలిపారు. బేసిక్ పోలీసింగ్ అమలు చేయాలని, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, చట్టాలను తెలుసుకోవాలని తెలిపారు. నిరంతరం విధులలో ఉన్న సిబ్బంది సంక్షేమంలో భాగంగా వృత్తి పరంగా, ఆరోగ్యం పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా తగిన చర్యలు, సిబ్బంది మెన్ గ్రీవెన్స్ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్, జిల్లా పోలీసు కార్యాలయం నందు సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పోలీసు సంక్షేమ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అనంతరం ముఖాముఖిగా మాట్లాడి అనారోగ్యం, బదిలీలు, ఈఎల్‌ఎఫ్‌పీ, డిజర్సన్, కోఆపరేటీవ్, భద్రత లోన్ తదితర అర్జీలను స్వయంగా స్వీకరించి నిశితంగా పరిశీలించి, అడ్మినిస్ట్రేటీవ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), క్రైమ, ఏఆర్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం













ఫోటోలు: నందా మాల్యాద్రి

## జిల్లా కార్యవర్గ సభ్యుడుగా వరదబండి ప్రభాకర్‌రెడ్డి



**సైదాపురం ఆగస్టు 25 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా వైసిపి కార్యవర్గ సభ్యుడుగా వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలం మరలపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వరదబండి ప్రభాకర్‌రెడ్డిని అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు తన మీద నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ,తిరుపతిజిల్లా వైసిపి అద్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తు తనకు అప్పగించిన బాధ్యతలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని అన్నారు. మండలంలోని వైసిపినాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## 19వ వార్డులో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**కావలి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త;** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డులో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, 19వ వార్డు ఇన్‌చార్జ్ పందిటి కామరాజు కోరారు. ఆయన వార్డులో శుక్రవారం పర్యటించారు. వార్డులో నెలకొని వున్న డ్రైనేజి, మంచినీరు తదితర సమస్యల్ని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ను కోరారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉష నర్సింగ్ హోమ్ సహకారంతో ట్రైసైకిళ్లు వితరణ



**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ బి.ఎస్.ఎన్.గుప్త 27వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు ఉష నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ ఉషారాణిలు శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉషా నర్సింగ్ హోమ్ నందు 12 మంది దివ్యాంగులకు 12 ట్రైసైకిళ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ మా తండ్రి 27వ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేయడం చాలా సంతోషంగా వుందన్నారు. రాబోవు రోజుల్లో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ సతీష్ దంపతులకు అభినందనలు తెలిపారు. దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు దినేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి శాఖ సెక్రటరీ డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, డాక్టర్ మాధవరెడ్డి, డాక్టర్ సతీష్ మామ పాదర్తి వెంకటేశ్వర్లు, అత్త ప్రమీల, అమ్మనాన సేవా సంస్థ అధ్యక్షులు,సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నీలం సాయికుమార్



**అల్లూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:** అల్లూరు మండల వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్‌ను జిల్లా వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం అల్లూరు వైసిపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు బాణాసంచా వేడుకల మధ్య భారీ కేక్ కట్ చేసి పంచుకున్నారు. ముందుగా వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డిని నీలం సాయికుమార్ కలిసి కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాయికుమార్ మరెన్నో పదవులు పొందాలని ఆశీర్వదించారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్టబెట్టినందుకు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తానన్నారు. నా మీద నమ్మకం వుంచిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి మల్లికార్జున, యం.రాజేష్, ఉస్మాన్ షరీఫ్, నిమ్మల భాస్కర్, మాధవ, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, బత్తల సుధాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడే వారికి పార్టీ గుర్తింపు

## జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడిగా శేషయ్య



**వెంకటాచలం ఆగస్టు 25 ప్రభాతవార్త:** మెదటి నుంచి వైఎస్ఆర్‌సి పార్టీలో కష్టపడి పనిచేస్తు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అనుచరుడుగా ఉంటూ పార్టీ కార్యక్ర మాలో నిరంతరం శ్రమిస్తున్న మందల వెంకటశేషయ్యను పార్టీ గుర్తించి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్‌సిపి ఉపాధ్యక్ష డిగా ఎన్నికావడంతో వెంకటాచలంలో వైఎస్ ఆర్‌సిలో సంబరాలు నిర్వహిం చారు. మండలలోని పలువురు నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి బాణా సంచా పేల్చి స్వీట్లు పంపిణి చేసి పూలమాలతో శాలువతో ఘనంగా వెంకటశేషయ్యను సన్మానించారు. అనంతరం వెంకటాచలంలో వైసిపి నాయకులు కార్యకర్తలు వెంకటశేషయ్య ఆద్వర్యంలో మంత్రి కాకాణి నివాపంకు చేరుకోని జిల్లా వైసిపి ఉపాధ్యక్షడిగా రావడానికి కృషి చేసిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి శేషయ్య ప్రత్యేక అబీనందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రములో మండలంలోని వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గోన్నారు.

## ఈ నెల 27న వ్యవసాయ కార్మిక సదస్సు

**ముత్తుకూరు, ఆగస్టు25,ప్రభాతవార్త:** ముత్తుకూరులోని శ్రామికభవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్కరాదయ్య మాట్లాడుతూ ఈ నెల 27న ఆదివారం ఉదయం 10గంటలకు బ్రహ్మదేవి సెంటర్లో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున వ్యవసాయ కార్మికులు ఈ కార్యక్రమానికి తరలి వస్తారని ఉపాహామీచట్టంపై చర్చించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నటువంటి ప్రజా వ్యతివేక విధానాలను నిరసనగా రాబోవు రోజుల్లో వ్యవసాయ కార్మికులందరినీ ఐక్యం చేసి ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ కూలీలపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆసాది మల్లమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పెద్దపూడి వెంకయ్య,సలాం,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్న దేశం నేతలు



**వింజమూరు, ఆగస్ట్25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతలకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ , అచ్చన్నాయుడులు విఘాతం కలిగిస్తున్నారని వింజమూరు సోషల్ మీడియా కన్వీనర్ పెసల శివశంకర్‌రెడ్డి శుక్రవారం సోషల్‌మీడియా కోకన్వీనర్లతో కలసి వింజమూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి వచ్చే ఎన్నికల్లో గెలవలేమని తెలిసి రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించి అయినా అధికారంలోకి రావాలని కుట్రలు పన్నుతుందని అందులో భాగంగా మాచర్ల, పుంగనూరు ఘటనలో నిదర్శనమన్నారు. ఇటీవల నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పలు సమావేశాల్లో ఎక్కువ కేసులున్న నేతలకే పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవులు ఇస్తామని బహిరంగంగానే టిడిపి నాయకులను, కార్యకర్తలను రెచ్చ గొట్టి లా అండ్ ఆర్డర్ తలెత్తే విధంగా కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున చేపట్టి , రాష్ట్రంలోని విద్యార్థులు ఏం చదువుతారో చదవండి నేనే చదివిస్తానని అని చెబుతుంటే చంద్రబాబు , లోకేష్‌లు మాత్రం వారి నేతలను, కార్యకర్తలను రౌడీలుగా రెచ్చిపోయి కేసులు పెట్టించుకుంటే పదవులు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. వారి వైఖరిని పరిశీలించి శాంతిభద్రతలను కాపాడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కోకన్వీనర్లు ఎస్.కె.జిలానీ, సోషల్‌మీడియా యాక్టివిస్ట్ వెంకటేశ్వర్లురెడ్డి, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలో గడపగపడకు కార్యక్రమ ముగింపు సభ నేడే

**ఆత్మకూరు,ఆగస్ట్25,ప్రభాతవార్త :** గడపగడపకు కార్యక్రమం ఆత్మకూరు మున్సిపాల్టీలో పూర్తయి ముగింపు సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం ఆత్మకూరుపురపాలక సంఘం సమావేశ మందిరంలో ఉదయం 9.30గంటలకు సమావేశం నిర్వహిస్తారని ఎమ్మెల్యే మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. 11.30గంటలకు ప్రభుత్వ జిల్లా హాస్పిటల్లో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చేనిర్వహిస్తున్న నిత్యఅన్నదాన శాశ్వత భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారని ఈకార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొంటారని , సాయంత్రం 4గంటలకు ఆత్మకూరు మండలం నువ్వురుపాడు సిచవాలయ పరిధిలో నువ్వురుపాడు , అశ్వనీపురం, జంగాలపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు.

## అన్ని దానాలకన్నా మిన్న రక్తదానం



**ముత్తుకూరు, ఆగస్టు25,ప్రభాతవార్త:** అన్ని దానాల కన్నా మిన్న రక్తదానమని కృష్ణపట్నం సర్కిల్ సిఐ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మత్స్యకళాశాలలో హెల్పింగ్ హాండ్స్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సిఐ వెంకటరెడ్డి ప్రారంభించారు. ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి, పోర్టు ఎస్సై అంజిరెడ్డి, ముత్తుకూరు పంచాయతీ ఈవో చక్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. నిర్వహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు రక్తదానం చేయడం జరిగింది.

## మహిళలను అభివృద్ధి చేసేందుకే మహాశక్తి



**సైదాపురం ఆగస్టు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం పార్టీ మహాశక్తి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణా తెలిపారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో టిడిపి సీనియర్‌నాయకుడు దశయ్యనాయుడు ఆద్వర్యంలో మహిళలకు భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా శుక్రవారం మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు మహిళల అభ్యున్నతికై మినిమ్యానిపెస్టోవ్‌లో మహాశక్తి కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంతో తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఏడాదికి 15 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఆడబిడ్డ నిధి,దీపం, మహిళలకు ఉచిత బస్సులు వంటి పథకాలను మ్యానిపెస్టోలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారాచంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణయ్య,తిరుపతి పార్లమెంట్ మహిళా అద్యక్షురాలు చక్రాల ఉషా,పార్టీనాయకులు దిలీప్ చౌదరి, సుబ్రమణ్యంరాజు,మస్తాన్‌నాయుడు,కృష్ణమనాయుడు,రమణయ్యనాయుడు,శ్రీనివాసులునాయుడు, వరద బండి వెంకటేశ్వర్లురెడ్డి, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి,రాజశేఖర్‌రాజు,సురేంద్ర, దయాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన వైసిపి నేత



**ఉదయగిరి ఆగష్టు 25 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉదయగిరిలోని దేవలాలగడ్డ వీధిలో గత కొద్ది నెలలుగా త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి యూత్‌నాయకులు షేక్ గాజుల షర్‌ఫుద్దీన్ తన సొంత నిధులతో శుక్రవారం ఉచితంగా రెండు మంచి నీటి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సొంత గ్రామంలో ప్రజలు సమస్యలతో బాధపడుతుంటే చూస్తు ఉండలేక అధికారులు పట్టించుకోకపోవడంతో తానే స్వయంగా మంచి నీళ్ళ ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవలాల గడ్డలో ఏ వీధిలో అయితే త్రాగునీరు ఇబ్బందిగా ఉందో అక్కడ చిన్న డ్రమ్ములు ఏర్పాటు చేసి అక్కడ వుండే ప్రజలకు త్రాగునీరు అందే విధంగా చూస్తామన్నారు. తమ త్రాగునీరు సమస్యను తీర్చిన గాజుల కుటుంబానికి ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా లెక్కల సుధాకర్‌రెడ్డి



**వింజమూరు, ఆగస్ట్25,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరం గ్రామానికి చెందిన లెక్కల సుధాకర్‌రెడ్డిని రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనకు ఈ పదవి రావడానికి నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువనాయకుడు అభినవరెడ్డిలు తనకు సహకరించారని, మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్టీ పెద్దలు సహకరించారన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన పార్టీకి 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# బృందావనాలను తలపిస్తున్న జగనన్న కాలనీలు

### జగనన్న ఇండ్లు భవిష్యత్తు స్థిరాస్తులు
### - నల్లపరెడ్డి రజితకుమార్‌రెడ్డి

**బుచ్చి ఆగష్టు 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని జగనన్న కాలనీలను కోవూరు నియోజకవర ్గం యువజన అద్యక్షులు నల్లపరెడ్డి రజితకుమార్‌రెడ్డి వైసిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్క పేదవారు ఇల్లుకట్టుకొని చల్లగా కాపురం ఉండాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పక్కాగృహాలు మంజూరు చేసి జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తున్నారని వాటిని చూస్తే బృందావనం లాగా ఉన్నాయని అభివర్ణించారు. పేదవారు కేవలం ప్రభుత్వం ఇచ్చిన నగదే కాకుండా వారు కూడా సొంతంగా కొంత నగదు వేసుకొని జగనన్న కాలనీలలో అద్భుతంగా ఇళ్ళు కట్టుకుంటున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ఈ కాలనీలకు ప్రభుత్వ అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. ప్రజలు ఎవ్వరు జగనన్న కాలనీలలో ఇచ్చిన స్థలాలు అమ్ముకోవద్దని వాటిని భద్రపరచుకుంటే వారికి భవిష్యత్తులో స్థిరాస్తి అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రోహిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, బుచ్చి ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, మండల సచివాలయాల కో ఆర్డినేటర్ మోర్ల మురళీ, కౌన్సిలర్ టౌన్ యువజన అధ్యక్షులు చీర్ల ప్రసాద్‌యాదవ్, శ్రీనివాసులు, లబ్ధిదారులు తదితరులు పాల్గోన్నారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ పెళ్ళికానుక పంపిణీ

**విం జమూరు, ఆగస్ట్25,ప్రభాతవార్త:** వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామానికి చెందిన చల్లా మాల్యాద్రి-రమాదేవిల కుమారుడు చల్లా మధుసూధన్ వివాహాన్ని పురస్కరించుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న పెళ్ళికానుకను బుధవారం కాకర్ల సురేష్ అందజేశారు. వివాహానికి హాజరైన సురేష్ నూతన వధూవరులను అక్షింతలతో దీవించారు. ఈకార్యక్రమంలో మన్నెం మధు, మాల్యాద్రి, చల్లా శ్రీనివాసులు, ఎం.మదన్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 10వేల రూపాయలు విరాళం

**వింజమూరు, ఆగస్ట్25,ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో గొంతు క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతిచెందిన ఆవులమంద బాలచిన్నయ్య కుటుంబానికి శుక్రవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ గ్రామానికి వెళ్ళి 10వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలను, నిరుపేదలను ఆదుకుంటూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నా మన్నారు . ట్రస్ట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ఎంతోమంది అనారోగ్య బాధితులు మెరుగైన వైద్యం చేయించుకొని జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాల్యాద్రి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనాం, అటవీ భూములలో ఆక్రమణలు తొలగించి పంపిణీ చేయాలని నిరసన



బిట్రగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త బోగోలు మండలం అక్కరాజువారికండ్రిక గ్రామంలో ఈనాం, అటవీ భూములు సుమారు 125 ఎకరాల వరకు ఆక్రమించారని గత కొద్ది రోజులుగా ఈ ఆక్రమణాలపై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు చేసినా ఎవరు పట్టించుకోకపోవడంతో గత రెండు రోజుల నుండి ఈ ఆక్రమణలను చేసిన వారు చదును చేస్తున్న జెసిబిలను అడ్డగించడం తెలిసిందే. తక్షణమే ఈ సమస్యపై అధికారులు స్పందించి ఈ ఆక్రమణలపై సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన పేద వారికి ఈనాం, అటవీ భూములు పంచాలని శుక్రవారం వినూత్న రీతిలో గ్రామస్తులు వంటావార్పుతో తమ నిరసన తెలియజేశారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా ఇందులో కొంత మేరకు పట్టా భూములు కూడా వున్నాయని సమగ్ర సర్వే చేసి వీటిపై చర్యలు తీసుకుంటామని అప్పటి వరకు ఘర్షణ వాతావరణానికి పూనుకోవద్దని హెచ్చరించారు.

## వైసిపి జిల్లా కార్యదర్శిగా గంధం ప్రసన్నాంజనేయులు

కావలి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త నవరత్నాల రథ సారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో మాజీ కౌన్సిలర్, జిల్లా రెడ్‌క్రాస్ బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులను వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియ మించారు. ఈ సందర్భంగా గంధం మాట్లాడారు. నాకు వైపిపి జిల్లా కార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గంధం ప్రసన్నాంజనేయులకు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## వంద మంది గిరిజనులకు అన్నదానం చేసిన సంయుక్త సేవా సంస్థ



కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ గణేశం హజరత్‌రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు గణేశం అజయ్‌కుమార్‌రెడ్డి, గంగిరెడ్డిలు స్థానిక బుడమగుంట గిరిజన ప్రాంతంలోని వంద మంది నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు అజయ్‌కుమార్‌రెడ్డి, గంగిరెడ్డిలు మాట్లాడారు. మా తండ్రి హజరత్‌రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో కూడా తమ తండ్రి జ్ఞాపకార్ధంగా పేదలకు సేవలందించడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో కూడా తమ తల్లిదండ్రుల పేర్ల మీద తమ కుటుంబం తరపున సేవలు కొనసాగిస్తామన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షఫి తదితరులు పాల్గొన్నారు.

## విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ




నెల్లూరు అర్బన్, ఆగష్టు 25,ప్రభాతవార్త జిల్లా పంచాయతీ అధికారి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు, జిల్లా ప్రజాపరిషత్‌సమావేశ మందిరం నందు విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జరిగిన స్వమిత్వా శిక్షణా కార్యక్రమానికి హాజరై సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి కే.శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి, నెల్లూరు వారు కూడా హాజరయ్యారు. అదే విధంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు తోటపల్లిగూడూరు మండలంలోని వరిగొండ-2 గ్రామ సచివాలయంలో రికార్డులు తనిఖీ చేశారు.

## గృహాలను వేగంగా నిర్మించుకోండి

వరికుంటపాడు, ఆగస్ట్25,ప్రభాతవార్తః పేదలందరికి ఇళ్ళు అందించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం ఇస్తున్న జగనన్న లేఔట్లలో గృహాలను వేగంగ నిర్మించుకోవాలని ఎం.పి.డి.ఒ శ్రీదేవి అన్నారు.శుక్రవారం మండలంలోని రామాపురం హుస్సేన్‌నగర్ గ్రామాల్లోవున్న లేఔట్లను పరిశీలించి అబ్దిదారులతో సమావేశమయ్యారు. ఈసందర్బంగ ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నవరత్నాలలో భాగంగ అందరికి స్వంత ఇంటిని అందించేందుకు కృషిచేస్తుందని కాబట్టి లబ్దిదారులు వారికి కేటాయించిన ప్లాట్లలో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని సూసించారు.ఈకార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఇ,ఫ్రాయిమ్,వర్క్ఇన్‌స్పెక్టర్ నాయబ్‌ర సూల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా ఇ.సి మెంబర్‌గా మాగంటి శ్రీనివాసులు



వరికుంటపాడు,ఆగస్ట్25,ప్రభాతవార్తః వైకాప జిల్లా నూతన కమిటీలో ఎగ్జిక్యూటివ్‌మెంబర్‌గ మాగంటి శ్రీనివాసులు నియామకమయ్యారు.శుక్రవారం ప్రకటించిన కమిటీలో వరికుంటపాడు మండలం తూర్పుబోయమడుగుల గ్రామానికి చెందిన మాగంటి శ్రీనివాసులు జిల్లా కమిటీలో స్తానంసంపాదిం చా రు. ఈసందర్బంగ ఆయనమాట్లాడుతు తనకు జిల్లా కమిటీలో స్తానంకల్పించేందుకు కృషిచేసిన మాజి ఎం.పి మేకపాటి రాజమోహన్‌రెడ్డి,ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డికి ఋణప డివుంటానన్నారు.తనకప్పగించిన భాద్యతలను నిబద్దతతో నిర్వహిస్తానని 2024లో ముఖ్యమంత్రిగ వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ వైకాప అభ్యర్ధి గెలుపుకోసం తనశాయశక్తులా కృషిచేస్తానన్నారు.ఈయనకు పదవిరావడంపట్ల మండలంలోని పార్టీ అభిమానులు నేతలు తూర్పుబోయమడుగుల గ్రామస్తులు హర్షంవ్యక్తంచేస్తున్నారు.

## దోమలు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించండి



వరికుంటపాడు, ఆగస్ట్ 25, ప్రభాతవార్త :వర్షాకాలం ప్రారంభమైనందున ఎక్కడా దోమలు ప్రభలకుండ ప్రజలు జాగ్రత్తలు వహించాలని సి.హెచ్.ఒ రాజశేఖర్ అన్నారు స్తానిక ప్రాదమిక ఆరోగ్యకేంద్రపరిధిలో జిల్లా మలేరియా అదికారిణి హుస్సేనమ్మ ఆదేశాల ప్రకారం వరికుంటపాడు గ్రామంలో కీటకజనిత వ్యాదులు నిర్మూ లనలోబాగంగ నీరు నిల్వవున్నప్రాంతాల్లో తంబూషియ ఫిష్ వదలడం జరిగిందని లార్వాదశలోనే దోమలను ఈఫిష్ తినేస్తుందని తద్వార మలేరియ,డెంగ్యూ వంటి వ్యాదు లను అరికట్టవచ్చన్నారు.ఈకార్యక్రమంలో ఎ.ఎన్.ఎం జానకి ఆషాకార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దిగుంటలో ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు ఆగస్టు 25, ప్రభాతవార్త-వైద్యం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సామూహిక భీమా పథకం స్ఫూర్తితో నారాయణ ఆసుపత్రి భాగస్వామ్యంతో అల్లూరు మండలంలోని ఉద్దిగుంట గ్రామంలోని పాఠశాలలో 25న నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 200మంది వైద్య సేవలు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని శుక్రవారం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఆసుపత్రి క్యాంప్ కోఆర్డినేటర్ పి వెంకటేశ్వర్లు బుధవారం వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్యాలయం నుండి వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన ఇన్వెంట్ విద్యార్థులు



కలిగిరి, ఆగష్టు25, ప్రభాతవార్త; మన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇస్రో శాస్త్రవేత్తలు సాదించిన అఖండ విజయం చంద్రయాన్3అని, ఇది మన దేశానికే గర్వ కారణమని చంద్రయాన్3 విజయవంతంమై చంద్రునిపై ల్యాండయిన సందర్భంగా శుక్రవారంకలిగిరిమండలం కలిగిరి న్యూ ఇన్వెంట్‌జీసెస్ స్కూల్ విద్యార్దులు, అద్యాపక బృందం ర్యాలీ నిర్వహించారు. కలిగిరి ఇన్వెంట్ జీసెస్ స్కూల్ విద్యార్దులు జాతీయ జండాలు చేతబూని కలిగిరి పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలిగిరి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి మన శాస్త్రవేత్తలకు శుబాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా స్కూల్ ప్రిన్స్‌పాల్ విష్ణువర్దన్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశ ఖ్యాతిని ఖండంతరాలు దాటించిన ఇస్రో శాస్త్రవేత్తలే దేశానికే గర్వకారణంగా నిలిచారని అలాంటి వారి స్ఫూర్తిని ప్రతిఒక్కరూ పుణిక పుచ్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ చిరంజీవి, విద్యార్దులు ప్రజలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



కోవూరు , ఆగస్టు25 ప్రభాతవార్త : కోవూరులోని పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నక్కలమిట్ట ప్రాంతంలో అట్లూరి సుబ్రహ్మణ్యం మెమోరియల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం కొనసాగుతున్నాయి. తేజా-11 జట్టు 77 పరుగులు చేయగా.. మార్కెట్ -11 జట్టు 60 పరుగులు చేసి ఓటమి పాలైంది. గ్రీన్‌వ్యాలీ 62 పరుగులు చేయగా.. రాణా -11 63 పరుగులు చేసి విజయం సాధించింది. చుండుగుంట-11 మొదట బ్యాటింగ్ చేసి 60 పరుగులు సాధించగా.. యల్లాయపాలెం-11 జట్టు 55 పరుగులు చేసి ఓటమి పాలైంది.ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 30 టీములు వచ్చాయని నిర్వాహకులు హరి బాబు, చక్రి, మౌలిలు తెలిపారు. ప్రతి క్రీడాకారుడు అంపైర్ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం



కోవూరు , ఆగస్టు25 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న మహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ దంపతులు పోలుదాసు వెంకటేశ్వర్లు- సంపూర్ణమ్మలు వ్యవహరించారు.

## బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు



కోవూరు , ఆగస్టు25 ప్రభాతవార్త : ఆడపిల్లకు పెళ్లీడు వయస్సు వచ్చిన తర్వాతే వివాహం చేయాలని, బాల్య వివాహాలు చేయడం వలన అనేక అనర్థాలు ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండానే ఆడపిల్లకు వివాహం చేయడం వలన పుట్టే బిడ్డకు అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలని ఈసందర్భంగా ఆమె సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలుగా పార్వతి



కోవూరు , ఆగస్టు25 ప్రభాతవార్త : కోవూరు మండల పరిషత్ అధ్యక్షురాలుగా పనిచేస్తున్న టి. పార్వతిని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు జిల్లా వైసీపీ వైసీపీఎగ్జిక్యూటివ్ సభ్యురాలుగా శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వారి సారధ్యంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి వేడుకలు



నెల్లూరుటౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త: బిపి మండల్ జయంతి వేడుకలను నెల్లూరు నగరంలోని విక్రమ్ నగర్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయం వద్ద జిల్లా ప్రచార కార్యదర్శి అంబటి మురళీ ఆధ్వర్యంలో బిపి మండల్ 105వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందేశ్వరి ప్రసాద్ మండల్ ఉత్తర బీహార్‌లోని ఓ భూస్వామి కుటుంబంలో పుట్టిన విద్యానంతరం జుడిషియల్ మేజిస్ట్రేట్ ఉద్యోగిగా చేరారు. ప్రజలకు సేవ చేయాలని ఉద్యోగానికి రాజీనామా చేసి సోషలిస్టు పార్టీలో చేరి కాంగ్రెస్ మద్దతుతో బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొంతకాలానికి పార్టీ కాంగ్రెస్ అధిష్టానం చెప్పిందే చేయాలనడంతో రాజీనామా చేశారు. ఆయన దేశమంతా పర్యటించి 52 శాతం బీసీలు ఉన్నారని ప్రభుత్వానికి నివేదిక చేశారు. కొంతవరకు ఆమోదం పొందిందది. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ మండల్ కమిషన్‌లోని పూర్తి స్థాయి అంశాలను అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.లీలాకృష్ణ యాదవ్, ఎం.అనీల్, బి.వెంకటేశ్వర్లు, ఎ.మురళి, సి.హెచ్.విజయ్‌కుమార్. కె.దయాకర్ యాదవ్, ఎస్.చాన్‌బాషా, షేక్ మస్తాన్, పి.మోహన్యాదవ్, సి.హెచ్.అటేల్, కె.వెంగబాబు, కె.సునీత్‌యాదవ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మివ్రత పూజలు

జలదంకి,ఆగస్ట్25,ప్రభాతవార్తః శ్రావణమాస వరలక్ష్మీవ్రతాన్ని మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఉదయాన్నే ఇళ్ళముంగిళ్ళను రంగవల్లులువేసిఅందంగ తీర్చిదిద్దారు.అనంతరం తలస్నానాలు చేసి ఆదిదేవుడైన విగ్నేశ్వరుడికి కలశాలు ఏర్పాటుచేసి వ్రతాలు చేశారు.దేవాలయాలకు వెళ్ళి అమ్మవార్లను దర్శించు కున్నారు.ఈసందర్బంగ గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.పూజారులు ప్రత్యేకపూజలుచేసి తీర్ధప్రసాదాలు అందజేశారు.మహిళలు,బాలికలు,యు వతులు ఒకరి,కొకరు శ్రావణమాస శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అత్యంత శ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం



కలిగిరి, ఆగష్టు25, ప్రభాతవార్త, శ్రావణమాసం ,శుక్రవారం ,వరలక్ష్మీవ్రతం . ఈమాట వింటేనే అమ్మవారి బక్తులకు ఎక్కడలేని ఆనందాల వెల్లివిరుస్తాయి. అన్నీఒకేరోజు రావడం అమ్మవారి ఆలయాలు బక్తులతో కిటకిటలాడాయి.శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం రావడంతో మహిలలు అత్యంత బక్తి శ్రద్దలతో అమ్మవారి ఆలయాల్ని దర్శించుకున్నారు. ఇలాంటిపవిత్రమైన రోజుకోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మహిళలు పెద్దఎత్తున ఆలయాల దర్శనంచేసుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు ,కుంకమార్చనలు జరిపించుకున్నారు. మండల కేంద్రమైన ఎలిగిరిలోని శ్రీ పర్వత వర్ధినీసమేత రామలింగేవ్వరదేవస్తానం, తెల్లపాడు శ్రీబద్రకాళీ అమ్మవారి ఆలయం, శిద్దనకొండూరు శ్రీ శిద్దేశ్వరాలయంలోని శ్రీపార్వతీదేవి ఆలయం, కలిగిరిలోని శ్రీ కలిగిరమ్మ ఆలయం, మహలక్ష్మమ్మ ఆలయం బక్తులతో నిండిపోయాయి. వరలక్ష్మి వ్రతం సందర్బంగా కొన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు.

## పిఎంఓ, ఏపిఎంఓలతో సమావేశం



నెల్లూరు ఆగస్టు 25, ప్రభాతవార్త-వైద్యం జిల్లా లెప్రసీ, టీడీ, ఎయిడ్స్ అధికారి డాక్టర్ ఖాదర్‌వలీ శుక్రవారం పిఎంఓ, ఏపిఎంఓలతో జిల్లా కుష్ఠువ్యాధి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పారామెడికల్ అధికారులు, అసిస్టెంట్ పారామెడికల్ అధికారులకు లెప్రసీ సర్వేలు, చికిత్సలు జరుగుతున్న తీరు గురించి, దానిపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా న్యూక్లియర్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చేజర్ల సురేంద్రబాబు డిఎఫ్ఐటి కోఆర్డినేటర్ సతీష్, ఫిజియో థెరపిస్టులు పాల్గొన్నారు.

## విజయకుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం



నెల్లూరు ఆగస్టు 25, ప్రభాతవార్త-వైద్యం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎన్‌డిసీసీబి ఛైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో ప్రసూతి, చిన్నపిల్లల విభాగంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కొమ్మి రాజేష్‌నాయుడు, నెల్లూరు రూరల్ మండలం మాజా ఎంపిటీసీ ఖాదర్‌బాషా, రాచాల మాధవ్, నవాబ్‌జాన్, మురళి, ఆరిఫ్, ఆనం అభిమానులు పాల్గొన్నారు.

## పరిసరాల విశ్లేషణ పొలంబడికి గుండెకాయ



అనంతసాగరం,ఆగస్ట్25,ప్రభాతవార్త : అనంతసాగరం మండలంలోని లింగంగుంటలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి పి.శ్రీధర్‌రెడ్డి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల విశ్లేషణ అనేది పొలంబడికి గుండెకాయ వంటిదన్నారు. పరిసరాల్లో రైతులు ముఖ్యంగా మిత్ర, శత్రు పురుగల ఉనికిని పరిశీలించి విశ్లేషించాలన్నారు. రైతులు తొందరపడి అనవసరంగా పురుగు మందులను పిచికారీ చేయరాదన్నారు. పొలాల్లో శత్రు పురుగులతోపాటు మిత్ర పురుగులు కూడా ఉంటాయని కావున రైతులు విశ్లేషించి పురుగుల నిష్పత్తిని, వాతావరణాన్ని , గాలివాటం ,తెగుళ్ళ స్థాయి , పైరు దశలను చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకేంద్రం ప్రారంభం



అనుమసముద్రంపేట,ఆగస్ట్25,ప్రభాతవార్త : ఏఎస్‌పేట మండలంలోని జమ్మవరం లో నిర్మించిన రైతు భరోసాకేంద్రాన్ని శుక్రవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. రెండవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జమ్మవరం, కాకర్లపాడు గ్రామాల్లో పర్యటించిన ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో పేదలందరికీ అందజేసిన సంక్షేమ పథకాలు వారి అభ్యున్నతికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్యకు వైకాప జిల్లాస్తాయి పదవిపై హర్షం



జలదంకి,ఆగస్ట్25,ప్రభాతవార్తః కొత్తపాళెం మాజీ సర్పంచ్ జ్యోతిరామచంద్రరావుకు వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద వివరించడం పైమండలపార్టీ శ్రేణులు హర్షంవ్యక్తంచేశారు.శుక్రవారం పలువురు అభిమానులు,కార్యకర్తలు జ్యోతిని కలసి అభినందనలు తెలిపా రు.దళితవర్గాలలో మంచిపట్టు కలిగి,నిబద్దతతో పార్టీఅభివృద్ధికి కృషి చేస్తున్న రామచంద్రరావు వివాదరహితుడు.ఆయన సేవలను గుర్తించి జిల్లా స్తాయిపదవిని కట్టబెట్టిన పార్టీ హైకమాండుకువారు కృతజ్ఞతలు తెలిపారు.భవిషత్‌లో మరింత ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాక్షించారు. రామచంద్రయ్య మాట్లాడుతు మాజీ ఎం.పిమే కపాటి రాజమోహన్‌రెడ్డి,ఉదయగిరినియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,జలదంకి మండల వై.సి.పి కన్వీనర్ చేవూరి జనార్దన్‌రెడ్డిల ఆశీస్సులే తనకు శ్రీరామరక్షన్నారు.తనపై నమ్మకంతో ఒకపెద్ద భాద్యతను అప్పగించిన పార్టీపెద్దల ఆశలను వమ్ముచేయకుండ మరింత అంకితభావంతో ముందుకు సాగి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని స్పష్టంచేశారు.

## హీరో "గ్లామర్" ను ఆవిష్కరించిన నగర డిఎస్పీ శ్రీనివాసరెడ్డి





**నెల్లూరు,ఆగస్టు25 ప్రభాతవార్త-విద్య** ప్రముఖ మోటారు సైకిళ్ల తయారీ సంస్థ హీరో మోటర్స్ నూతనంగా ఆవిష్కరించిన హీరో గ్లామర్ మోటార్ సైకిల్‌ను నెల్లూరు నగర డిఎస్పీ శ్రీనివాసరెడ్డి శుక్రవారం నగర మార్కె ట్‌లోకి విడుదల చేవారు. నగరంలోని స్థానిక సరయు హీరో షోరూంలో ఏర్పాటుచేసిన వాహన ప్రారం బోత్స వ కార్యక్రమంలో డిఎస్పీ ముఖ్యఅతిదిగా పాల్గొని రిబ్బన్ కట్‌చేసి వాహనాన్ని లాంచనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో ఎంతో ప్రాచుర్యం పొందిన హీరో గ్లామర్ వాహ నాన్ని ప్రస్తుతం వినియోగదారుల కోరిక మేరకు మళ్లీ మార్కెట్‌లోకి నూతన హంగులతో విడుదల చేయటం అభినందనీయమన్నారు. వాహన వినియోగదారులు క్రమం తప్పకుండా వాహనానికి సర్వీసులు చేపించుకో వాలని, రోడ్డు నియమాలు విధిగా పాటించాలన్నారు. తద్వారా ప్రమాదాల శాతాన్ని తగ్గించవచ్చున్నారు. గతంలో మాదిరిగానే ఈ నూతన హీరో గ్లామర్‌కూడా భారీ విజయం సాధించాలని కోరారు. సరయు హీరో షోరూం అధినేతలు రాజ్‌కుమార్, దిలీప్‌లు మాట్లాడుతు హీరో డీలర్లు ప్రస్తుతం మిక్కిలి సంతోషంగా ఉన్నా రు. గతంలో విపరీతమైన ప్రజాదరణ పొందిన వాహనాలను తిరిగి నూతన హంగులతో మారె ్కట్‌లోకి విడు దల చేయటమే ఇందుకు కారణమన్నారు. గతంలో ఫ్యాషన్ ప్లస్, కరీజ్మా,వంటి వాహనాలు మార్కెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చి ప్రజా దరణ పొందాయని, వీటి బాటలోనే గ్లామర్‌కూడా సరికొత్త ఇంజన్ తో మార్కెట్‌లోకి విడుదలైందన్నారు. 125 సిసి బిఎస్6 ఇంజన్ సామర్ధ్యంతో మూడు ఆకర్షనీయమైన రంగుల్లో లభించే ఈ వాహనం ధర ఎక్స్‌షోరూం ధర 81 వేలనుండి ప్రారంభం అవుతుందన్నారు. అలాగే జిల్లాలోని విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు అందరూ తమ సరయు షోరంకూ అనుసంధాన కర్తలుగా పనిచేయవచ్చున్నారు. వారి సొంత పనులు చూసుకుంటూనే హీరో వాహనాలను విక్రయించటం ద్వారా నెలకు 20వేల అదనపు సంపాదన అర్జించవచ్చున్నారు. ఈ ప్రారంబోత్సవంలో పాల్గొని తమను ఆశీర్వదించిన నగర డిఎస్పీ శ్రీ ని వాసరెడ్డికి ధన్యవాదాలుతెలిపారు. హీరో తోపాటూ విదేశాలకు చెందిన హార్లీ డేవిడ్‌సన్ మెటార్‌సైకిళ్లను కూడా హీరో మన దేశంలో మార్కెట్ చేస్తుందని, ఇప్పటికే వీటి బుకింగ్స్ ప్రారంబించామన్నారు. మరిన్ని వివరాలకు తమ సరయు షోరూంలో సంప్రదించాలని కోరారు. కాగా ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బాహు బలి, కటప్ప, సైనికుల వేషదారులు ప్రారంబోత్సవంలో ప్రధాన ఆకర్షనగా నిలువగా, వారిచేత హీరో గ్లామర్ రోడ్‌షో ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కంపెనీ టిఎస్‌ఎం అజయ్, సేల్స్‌మేనేజర్ లీలామో హన్, జిఎం రామనాధం , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠంలో లక్ష కుంకుమార్చన



**కావలి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త** శ్రావణ శుక్రవారం సందర్భంగా కావలి రూరల్ మండలం రాజువా రిచింతలపాళెంలోని శ్రీశ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని శ్రీచక్రం మీద లక్ష్మీదేవికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పత్రి వీరబ్రహ్మయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రము ఖ రియల్టర్ శ్రీ నిధి డెవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవులనాయుడు సహకారంతో భారీ స్థాయిలో పూజ లు జరిగాయి. అధిక సంఖ్యలో ముత్తైదువులు బంగారు యత్రం మీద లక్ష కుంకుమార్చన పూజలు నిర్వ హించారు. పూజలు అనంతరం విచ్చేసిన భక్తులందరికి అమ్మవారి పసుపు, కుంకుమ, పూలు, గాజులు ఇచ్చారు. తీర్ధప్రసాదాలు కూడా అందజేశారు. లక్ష్మీదేవి కుంకుమార్చన పూజలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు రాష్ట్రం నలుమూలల నుండి ఇతర రాష్ట్రాల నుండి విచ్చే సి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా పత్రి వీరబ్రహ్మయ్య స్వామి మాట్లాడుతూ అమ్మవారి లక్ష కుంకుమార్చనకు సహక రించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి, ఇక్కడ జరుగు తున్న ప్రతి కార్యక్రమానికి విశేష కృషి చేసిన శ్రీనిధి ల్యాండ్ డెవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవు లనాయుడు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ షాహుల్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్నికల కోసమే రోడ్లు వేసింది



**నెల్లూరు సిటీ, ఆగష్టు 25,ప్రభాతవార్త** టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి కోసం కాకుండా ఎన్నికల కోసం రోడ్లు వేసిందని మాజీ మంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ విమర్శించారు. నెల్లూరు సిటీ 14వ డివిజన్ ఏసీ నగర్ మెయిన్ రోడ్డు గిరిజన సంఘం వద్ద రూ.20లక్షలతో డ్రైనేజీ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ డివిజన్‌ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు దృష్టి సారిస్తున్నామన్నారు. రూ.60లక్షలతో డ్రెయిన్ పనులకు టెండర్లను పిలుస్తున్నామని తెలిపారు. మిగిలి ఉన్న పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిని నిలిపివేసి ప్రచారం కోసం రోడ్లు వేశామని విమర్శించారు. తమ ప్రభుత్వ పాలనలో నిజమైన అభివృద్ధి చేసి చూపామన్నారు. ట్రాఫిక్ రోడ్లు, డ్రైన్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంతో మాట్లాడి రూ.16కోట్ల నిధులను మంజూరు చేయించామని ఇందుకు సంబంధించిన పనులకు టెండర్లను సిద్దం చేస్తు న్నామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, ఇతర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## పసుపుమయంగా నాగవరపమ్మ



**కోవూరు , ఆగస్టు25 ప్రభాతవార్త :** కోవూరులో వెల సి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రా వణ శుక్రవారం పర్వదినం సందర్భంగా అమ్మవారికి పసుపు కొమ్ములు, పసుపు చీరలు, పసుపు పూలతో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామ య్య ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. అనంతరం పల్లకి సేవ కార్యక్ర మాన్ని కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్ర మంలో రుత్వికులు నరేష్, వంశీ స్వామి, మురళీ స్వామి, సుబ్బయ్యస్వామి, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు చేసిన అభివృద్ధి శూన్యం



**నెల్లూరు సిటీ, ఆగష్టు 25,ప్రభాతవార్త** మాజీముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి శూన్యమని నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారన్నారు. రూరల్ పరిధిలోని 37వ డివిజన్‌లో కార్పొరేటర్ బొబ్బల శ్రీని వాస్ యాదవ్ ఆధ్వర్యంలో 26వ డివిజన్‌లో ఇన్‌ఛార్జిలు పుల్లూరు చంద్రమౌళి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, సన్న పరెడ్డి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ పాలనలో 20శాతం అభివృద్ధి కూడా జరగలేదన్నారు. టీడీపీ చేస్తున్న ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మళ్లీ రాబోయేది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మేనని ధీమా వ్యక్తం చేశారు. విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించిన సీఎం జగన్‌మోహ న్‌రె డ్డికి పేదల తరుపున ధన్యవాదాలు తెలిపారు. 37వ డివిజన్‌లో రూ.80లక్షలతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశామని, ఇప్పటి వరకు రూ.2.80 కోట్లతో పనులు చేపట్టామన్నారు. మరో రూ.50లక్షలు విడుదల చేస్తామని తెలిపారు. 26వ డివిజన్‌లో రూ.35 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని, ఇంకా కోటి రూపాయలు ఖర్చు పెడతామని తెలిపారు. నెల్లూరు రూరల్‌లో రూ.150కోట్ల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని, జిల్లాలో రూరల్ నియోజకవర్గాన్ని నెంబరు వన్ చేస్తామని ఈ సందర్భంగా ప్రక టించారు. అనంతరం శ్రావణ శుక్రవారం సందర్భంగా దర్గా మిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, నెల్లూరు రూరల్ పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి, బొబ్బల శ్రీని వాసయాదవ్, మూలె విజయభాస్కర్‌రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, నూనె మల్లిఖార్జున యాదవ్, సుధాకర్, వైసీపీ నేతల స్వర్ణ వెంకయ్య, జడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీకుబేర డాలర్ల పూజ





**కోవూరు , ఆగస్టు25 ప్రభాతవార్త :** కోవూ రులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవ రపమ్మ దేవస్థానంలో శ్రావణ శుక్రవారం అమ్మణ్ణికి ప్రియమైన 1008 శ్రీ లక్ష్మీకుబేర డాలర్లతో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాధం సుబ్బరామయ్య పర్యవేక్షణలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి చీర, రవిక, లక్ష్మీకుబేర డాలర్లను, ప్రసాదాన్ని అందజే శారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యు ద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## జూనియర్ కళాశాలకు ప్రతి పాదనలు

**సైదాపురం ఆగష్టు 25 ప్రభాతవార్త** సైదాపురంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించేందుకు కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి ఏ దయాకర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు సైదాపురంలో నిర్వహించిన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేద ,బలహీన వర్గాల విద్యార్థులు సైదాపురం నందు జూనియర్ కళాశాల కావాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని కోరడం జరిగిందని వారి అభ్యర్దనను ఆయన పరిగణలోకి తీసుకొని స్థానిక హైస్కూల్ నందు ప్రారంభించుటకు నిర్ణయించడంతో జిల్లా విద్యాశాఖాధికారి కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఎంఇఒ దయాకర్‌రావు తెలిపారు.

## వైభవంగా జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం



**బుచ్చి ఆగష్టు 25 ప్రభాతవార్త** పవిత్రపుణ్య క్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రావణమాసం పురస్కరించుకొని రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం అత్యంత వేడుకగా నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్దలతో అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం చేశారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులు వరలక్ష్మీ వ్రతం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

## ఓటు అడిగే హక్కు మాకే ఉంది- ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ, ఆగష్టు 25,ప్రభాతవార్త** అన్ని వర్గాల వారికి లబ్ది చేకూర్చిన తమకే ఓటు అడిగే హక్కు ఉందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సా యంత్రం ఆదాల నివాసంలో జేసీఎస్, సచివాలయ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.70కోట్ల రూపాయల నిధులను కేటాయించామని ఇంకా తేవడానికి ప్రయత్నిస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లోగా రోడ్లు, డ్రైన్లు పూర్తి చేస్తానని చెప్పారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పోర్టు, పవర్ ప్లాంట్లు తెచ్చానని గుర్తు చేశారు. అంతే కాకుండా ఎన్నో పరిశ్రమలు తెచ్చానని, తద్వారా చాలా మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. తాను వివాదాలకు దూరమన్నారు. ప్రశాంతమైన నెల్లూరులో ఇటీవల రౌడీయిజం పెరిగిపోయిందని అంతమొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వాళ్లకు లభించే ఫలితం శూన్యం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎవరికి అవసరం వచ్చినా నేరుగా తన దగ్గరికి రావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా అధ్యక్షురాలు కార్పొరేటర్, విజయ డెయిరి చైర్మన్ రంగారెడ్డి, మండల ఇన్‌ఛార్జిలు పిండి సురేష్, దారా వంశీ, సురేష్‌రెడ్డి, ప్రభాకర్,సాయిరెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## 85 కోట్లతో మంజూరైన రక్షత మంచినీటి పథకం



**బుచ్చి ఆగష్టు 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర ప్రజలు కొన్ని దశాబ్దాలు త్రాగునీటి సమస్య మరిచి పోయే విధంగా 85 కోట్ల రూపాయాలతో సంగం బ్యారేజి వద్ద నుండి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయి తీ లోని ప్రతి ఇంటికి పైప్‌లైన్ ద్వారా కుళాయి వస్తుందని అందుకు సంబందించిన శిలాఫలకం ఏర్పాటును కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరిశీలించారు. బుచ్చిరెడ్డిపాళెం మంగళకట్టలో గడగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతు సంగం బ్యారేజి వద్ద నుండి బుచ్చిరెడ్డిపాళెంకి 85 కోట్లతో మ ంజూరైన రక్షిత మంచినీటి పథకం టెండర్లు పూర్తి అయ్యాయని కొద్ది రోజులలో పని ప్రారంభించనున్నట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ఇరిగేషన్ బంగ్లా వద్ద వాటర్ ట్యాంకు ,శిలాఫలకం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. 2024 ఎన్నికలలో ప్రజలు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టను న్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ యువజన నాయకులు నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజ, నగర అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, మోర్ల జయంతి, మోర్ల భరత్ , మోర్ల మురళీ, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, కంఠా అనంతమ్మ, బెల్లం మల్లారెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, రాచూరు సత్యనారాయణ, మైనార్టీ నాయకులు పఠాన్‌రసూల్, లఘంతోటి మస్తాన య్య, కౌన్సిలర్ శివకుమార్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా మంగళ కట్టలో వైకుంఠదామాన్ని ప్రారంభించారు.

## అల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్



**అల్లూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ్ శుక్రవారం సబ్‌రిజిస్ట్రార్ లక్ష్మిప్రసన్నను కలిసారు. ఈస్టాంప్ కార్యాల యాన్ని ప్రారంభించారు. రిజిస్ట్రేషన్‌లలో యా క్టివ్, ప్రొసీడింగ్ విధానాలపై సబ్ రిజిస్ట్రార్‌ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు.

## ఘనంగా వరలక్ష్మీవ్రతం వేడుకలు



**వింజమూరు,ఆగస్ట్25,ప్రభాతవార్త:** మండలంలోని నల్లగొండ్ల లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ నర్సిం హస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం, నారసింహ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి ఆధ ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ వ్రతంలో పాల్గొన్న వెయ్యిమంది మహిళలకు వ్రతానికి కావాల్సి న పూజా సామాగ్రిని ఆలయం తరపున అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు పరంకుశం సత్యనారాయణాచార్యులు, తిరుమల వేదపండితులు తనూజ్ విష్ణువర్ధనాచర్యుల బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు. వరలక్ష్మీవ్రతం విశిష్టతను, ఆచరించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. వరలక్ష్మీవ్రతం ఆచరిస్తే సకల సౌభా గ్యాలు కలుగుతాయని , గత పాపాలు నశించిపోతాయని , అమ్మవారు ఎల్లప్పుడు కాపాడుతుంటుందన్నారు. వ్రతం అనంతరం ప్రసాదం అందజేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ ఇఒ మల్లిఖార్జునరెడ్డి, , పాలకమండల చైర్మన్ మోహన్‌రెడ్డిలు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధికమిటీ సభ్యులు అంకినపల్లి ఓబులురెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, పి.విజయభాస్కర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు, స్థానిక నాయకులు , స్వామి వారి భక్తబృందం పాల్గొన్నారు.

## ఆసుపత్రి అని చెప్పి పొలం రిజిస్ట్రేషన్.. పోలీసు స్టేషన్ ఎదుట వృద్దుడి ఆవేదన



**ఇందుకూరుపేట, ఆగష్టు 25,ప్రభాతవార్త** తనను హాస్పిటల్‌కు తీసుకెళ్తున్నానని చెప్పి తనకు సంబంధించిన 22 సెంట్ల పొలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కొత్తూరు పంచాయతీ 7వ మైలుకు చెందిన 80 ఏళ్ల వృద్దుడు నెట్రంబాకా రమణయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతం బాధితుడు నెట్రంబాక రమణయ్య మీడియాతో మాట్లాడుతూ తనకు సంబంధించిన 22 సెంట్ల భూమిని తన అన్న కుమారుడు అయినటువంటి నెట్రంబాక వెంకట శేషయ్య భార్య కళ్యాణి పేర్లతో తనకు తెలియకుండా ఆసుపత్రికని చెప్పి తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, సదరు బాధితుడు నెట్రంబాక రమణయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు, వాళ్ళ పిల్లలు ఉన్నారని, వాళ్లకు చెందాల్సిన ఆస్తిని అక్రమంగా కొట్టేయాలని సదరు వ్యక్తులు చూస్తున్నారని, తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. వీరికి ఇందుకూరుపేట మండల సీపీఎం పార్టీ మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు మద్దతుగా నిలిచి అధికారులను ప్రశ్నించారు.

## ఐక్యత విజయపథం ద్వారా శాశ్వత పేదరిక నిర్మూలన



**ఇందుకూరుపేట, ఆగష్టు 25,ప్రభాతవార్త** శాశ్వత పేదరిక నిర్మూలన కోసం ప్రణాళిక బద్దమైన రీతిలో ఐక్యత విజయపథం ద్వారా రాష్ట్రంలోని జిల్లాలో పాదయాత్ర ద్వారా తమ బృందం పర్యటిస్తున్నట్లు విశ్రాంత ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. తమ యాత్రలో భాగంగా ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు నుంచి జూలై 23న పాదయాత్ర ప్రారంభించి దాదాపు 19 మండలాలు 162 గ్రామాలు 410 కిలోమీటర్లు పర్యటించినట్లు ఆయన తెలిపారు. టీపీగూడూరు, ఇందుకూరుపేట మండల గ్రామంలో మీడియా ప్రతినిధితో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 76 సంవత్సరాలుగా వివిధ రంగాలను అభివృద్ధి జరిపినప్పటికి పేద వర్గాలకు శాశ్వత ప్రాతిపదిక కింద పేదరికం తొలగించలేకపోవడాన్ని గుర్తు చేశారు. అనేక గ్రామాలలో పేద వర్గాల పరిస్థితి దారుణంగా ఉన్నాయన్నారు. కనీసం ఇంటి వసతులు ఆదాయ పోషణ లేక పోస్టులు ఉన్న సందర్భాలు కూడా కనిపించినట్లు తనను ఆశ్చర్యపరిచాయని తెలిపారు. తాము తమ పర్యటనల ద్వారా పేదల కష్టసుఖాలను వర్గాలతో సంబంధం లేకుండా పేద వర్గాలను అన్ని రంగాల్లో భాగస్వామ్యం చేసి విద్యావంతులు కల్పించి శాశ్వత పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.